## గొప్పవారితో గుసగుసలు

# పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[హంపీలో విఠలాలయంలో ఉత్సవ మంటపంమీద మూడు స్తంభాల్నాను కుని పింగళ సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి కూర్చునుంటారు. దూరాన్నుంచి సమస్కరించి సమీపిస్తున్న నన్నుచూచి రామకృష్ణుడు—]

రామ : రా, యింకేం కూర్చో. లేకుంటే అందరం లేచి నాల్గు స్తంభాలాటాడ్దాం బట్టు!

నే : చిత్తం తమ సెల వెట్లాగయితే అట్లా. తమ ముగ్గురి ముఖలకు జాల్చాస్తే నదే బాగుండేట్టుంది.

రామ : నీవు వట్టి కుంకవ్; కుంకవేగాదు కొంటెవ్; కొంటెవు మాత్రమేగాదు పలువవ్ కూడాను.

నే : అదేమిటండీ మనస్సు నెంతో యేకాగ్రం జేసి యెప్పటికంటే శ్రమపడి ఉపాసిస్తే శాపనార్థాల్తో ఆరంభించారు!

రామ : శాపనార్థాలా; ఇంకా నయం! పచ్చిగడ్డి లేకుండా యెట్లా భగ్గుమంటుందో, అగ్గిదగ్గర గుగ్గిలం జేరిస్తే యెట్లాగుంటుండ చూడా లని నీకు బుద్ధి పుట్టకపోతే మమ్మల్ని ముగ్గుర్నీ ఆహ్వానిస్తావా! ఆతురక చచ్చినాల్లు నీవంటి భడవ దొరకలేదుకాని దొరికుంటే ఆ ముఖమంటపాన్ని నిప్పలేకుండానే తగలెట్టించే వాతల్లు.

నే : చూచారండీ సూరన్నగారూ, యెట్లా గంటున్నారో!

సూ : ఊఁ, (అని ఊరుకుంటారు)

భ : ఆయ నెప్పుడూ నంతే, వికటంగా ప్రసంగించకుంటే ఆయనకు తోచదు.

రా : అదుగో, వికటమా! ఆరంభించావ్!

భ : లేకపోతే యేమిటయ్యా? పిల్చిందాని కెందుకు నాయనా అనకుండా యేమిటి...

రా : మన ముగ్గుర్నెందుకు పిల్చాడన్నా. దానికి సమాధానం లేదు. ఇన్నాళ్లనుండి ఒక్కొక్కర్నే పిలిచి గుసగుస లాడినవాడు—ఈ సారి మళ్లీ అంటున్నా, ముగ్గుర్నెందుకు పిల్చాడు? అందులో మన ముగ్గుర్ని!

సూ : మొన్నిద్దర్ని పిల్చాడు. ఇవ్వాళ ముగ్గుర్ని పిల్చాడు, దాన్లో నేముంది.

రా : నీ వెప్పుడూ గడుసుబొందవే! కవిత్వం జబితే పెద్దలంతా పోయిన పోకళ్లన్నీ పరిశోధించి దొరికిన సందుల్లో దూరి కాలక్షేపం జేసి పేరు సంపాదించిన మహానుభావుడి కీ మాత్రం యుక్తి తోచదూ యీ పోకిర్ని సమరించడానికి!

భ : కవిత్వం జెప్పేటప్పుడు ఆ పని చెయ్యనివాడెవడు, నే నొక్కణ్ణేతప్ప.

రా : నే నట్లా చేసా నని రుజువ్ చెయ్యి చూస్తా?

భ : నా బొంద, నే నేం రుజువ్ చేసేది? ఒక్క పాండురంగమాహాత్మ్యం రాసి కూర్చున్న తర్వాత.

రా : వెధవ చెత్త నొక గుట్టచెయ్యాలి కాబోలునీలాగ!

భ : నా గ్రంథాల్ను చెత్తన్నారూ! మీ బుద్ధేం మార్లా.

రా : మాటిమాటికి బుద్ధిని మార్చుకోవడానికి నే నేం నిలకల్లేని అపవిత్రుణ్ణిగాను. ఇందాక 'అట్లా చెయ్యాలి వాడెవడు నే నొక్కణ్ణేతప్ప' అంటివే, నీ వ్వెలగబెట్టిం దేమిటో చెప్పు చూద్దాం?

భ : నే జెప్పినమాదిరి కవిత్వ మెవ్వరూ చెప్పలేదు.

రా : ఏమిటదీ చిత్రకవిత్వమా? బలే బాగుంది! గారడీవాడు మదపుటేనుగు నడక నెక్కిరించినట్లుంది.

సూ : పోనిస్తురూ! అంతా ఐపోయి కొన్ని శతాబ్దాలైనా మీ యిద్దరిగోలా ఆగదే!

నే : మంచిమాట సెలవిచ్చారు. ఒక్కొక్కర్నే పిలిస్తే వారి విషయమే చెప్పేరి. ఇద్దర్ని పిలిస్తే వారాట్టే తేల్చకపోయిరి. ముగ్గురూ ఒకరికొకరు తీసిపోయేవారుకారు, ఏవైనా నాల్గుముక్కలు చెప్తారని నే నాశపడి తమకు శ్రమిస్తే మీ సొంత ఘోషేగాని నా విషయం పట్టకనేపాయమీకు!

సూ : నీ కెందుకు నాయనా, కావలసిం దేమో అడుగు.

రా : ఉహూఁ, ఇంకేం : మేం గూడా యెందుకూ అన్నీ ఆయనే చెబ్తాడు విను. (భట్టుమూర్తితో) వెళ్దాంరా మనం.

భ : మీ రెళ్లండి నేం రాను.

నే : రామకృష్ణయ్యగారూ! క్షమించాలి కొంచెం దయచేసి నా మనవి నాలకించి నా సందేహా తీర్చండి.

రా : సరే యేమిటో వెళ్లబెట్టా యేమపు. నేనుమటుకు నాకు తోచిందంటూంటా.

భ : అనడమేమిటీ చెయ్యడా నిగ్గూడా రాయల్దగ్గర సెలవుపొందిన మహానుభావుడికి.

రా : నీ కెప్పుడూ అదే యేడుపు, నా కిచ్చిన వెళలిక నీ కియ్యలేదని!

నే : చిత్తం : మీ ముగ్గుర్లో నెవరు గొప్పో చెప్పండి ముందు.

రా : (ఆశ్చర్యంతో) అరి పలవా! ఏమోయి సూరన్నా విన్నావా! వీడు వట్టిపలవకాదు : వ్యాకరణం తగలడితే తగలడ్డది—(పండ్లు బిగబట్టి పరమపలవ!! మా ముగ్గుర్లో నెవరు గొప్పో కావాలా? నేనే గొప్ప! నేనే!! ముమ్మాటికి నేనే!!!

భ : (ఆశ్చర్యంతో) ఏమిటీ, నీ వనుకుంటే సరిటయ్యా! నలుగురూ అనొద్దూ ఆ మాట! నే నెంతమాత్ర మొప్పుకోను. నేనే గొప్పవాణ్ణి!

రా : ఏమిటీ నీ వొప్పుకోవూ! నీవూ, నలుగురు వెధవలూ ఒప్పుకుంటే అయి, లేకపోతే కాదేం? నేనే గొప్పవాణ్ణి నీకంటే! ముమ్మాటికీ నంటే పనికిరాలేదుగా, ముప్పైమాట్లకు, చాల్దా మూడు వందల మాట్లకు, ఇంకా కావాలంటే మూడువేల—

భ : (చెవులు మూసుకుని) సూరనగారూ, ఏమి టీ గోల? మీ రూరుకుంటారేం?

రా : ఊరుకో కేం జేస్తా, డనమనూ చెప్తా! పైగా చెవులు మూసుకుంటున్నాడు! గెలవలాక పోతే యేముంది!

సూ : ఆగవోయ్ రామన్నా. (నాతో) నాయనా, యెవరు గొప్పో చెప్పండంటివే, గొప్పంటే దేన్లో.

నే : అదాండీ! క్షమించండి. గొప్పంటే కవిత్వంలో.

రా : మరి, దమెంటట్లా గేడ్చావ్ కావేం! ఎవరు గొప్పంటే కులంలోనో, శాస్త్రజ్ఞానంలోనో, శీల సంపదలోనో ధేన్లోనో దన్లోనో, చివరకు ఒడ్డూపొడుగులోనో అనుకున్నా! విధవ కవిత్వంలోనా?!

భ : అదేమిటయ్యా, విధవ కవిత్వమంటావ్!

రా : కవిత్వం విధవది కాకేమిటి? ఈ కాలంలో నెట్లాగుందో చూడూ, అనాథత్వం ప్రాప్తించి. లేక ఒకప్పు డెప్పుడైనా గొప్పది కావడాని కదేం వేదమా, శాస్త్రమా?

భ : నీ వేదాలు, శాస్త్రాలుమటుకు కవిత్వం లేకపోతే నెక్కడుండేవి?

రా : ఓరి మూర్ఖుడా! అవి కేవలజ్ఞానప్రధానాలోయ్! కవిత్వంగూడా నట్లాటిదే అయితే అంతా వినరు. అయినా అబ్బాయి, దాన్లో మటుకు నే నింకొకరికి తీసిపోయేవాణ్ణి కాను.

భ : తీసిపోవడ మేమిటీ, ఆయన ముగ్గుర్నే గొప్ప కవి యెవ్వడంటూంటే! ఏమండీ సూరనగారూ?

నే : అవునండీ సూరనగారూ. మీరు తేలిస్తే గాని యిది తేలదు.

రా : ఊఁ. నే నేమన్నా అంటే నిదిగో నితడు వికటుణ్ణండానికి సిద్ధంగా వున్నాడు. తేల్చవయ్యా తేల్చు; చూద్దాం.

సూ : (వినవట్లు నన్ను చూస్తూ) నీ వడిగింది బహు క్లిష్టమైన ప్రశ్న. దానికి సమాధాన మేమా అని విచారిస్తున్నా. ప్రతివాడికి వాడ్రాసింది బహుబాగుందని, వాడే మహాకవి నని వుంటుంది. కాదయ్యా, అంటే కోప మొచ్చి గంతు లారంభిస్తాడు. కాబట్టి యే కవినీ నీ వేమాత్రంవాడ వని అడిగి లాభం లేదు. అది వచ్చేతరాల్లో బుద్ధిమంతులు తేల్చాల్సిన విషయం.

రా : నీ వెప్ప డేం జెప్పినా గోడమీది పిల్లి వాటంగా జెప్తావ్. బుద్ధిమంతు లేమిటి? కవిత్వం జెప్పిన కవికంటే వాడి కవిత్వబుద్ధి కలవా డెనడు? కవి కింకొకడు తీర్పుగా డెవడు, వాడికి వాడే తీర్పరితప్ప. వాడే చెప్పుకోవాలి.

భ : అవు న్నీవు చెప్పుకొన్నట్లయ్యా! ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబు చుట్టివంచినా నీకు కవిత్వంలో నెవ డెదురు, నీవె శారదవు అనుకొన్నట్లు.

రా : ఇదుగో కాకమ్రాయా, యింకా దురదొకలా? గోర్కొ ఆఁ, అని చెప్పకున్నా; మళ్లీ మళ్ళీ చెప్పకుంటా—

నే : చిత్తం. కథావిషయంలో కథకల్పితమైతే మంచిదా, జరిగిందైతే మంచిదా.

భ : దాన్ని గురించి మేం మా వసుచరిత్రలో చెప్పామే? దానికి భిన్నముండ దనుకుంటా! ఏం సూరన్నగారూ?

సూ : మాంచి సంకటమే తెచ్చిపెట్టావీ ప్రశ్నకు సమాధానం నన్ను చెప్పమని. నీవే మన్నా వేమిటి?

భ : (ఆశ్చర్యంతో) ఏమిటీ, మీ రా పద్యమే విన్లా, ఆంధ్రలోకంలో నాబాలగోపాలానికీ వచ్చునే అది!

సూ : వ్రాసి పారేయడమేగాని మా పద్యాల్జదువుకోవడమే మా కలవాట్లా. ఏమన్నావో చెప్పరాదూ?

భ : ఏమీ లేదు. కల్పనాకథ మాయరత్నమన్నా, ఆర్యకథ జాతిరత్నమన్నా, కవి కల్పనతో గూడిన కథ సానబట్టిన జాతిరత్నమన్నా.

సూ : అంతేగదా, ఆవిషయం సర్వాంగీకారమే; మా రాఘవపాండవీయం, ప్రభావతీ ప్రద్యుమ్నం సరే, కళాపూర్ణోదయాన్నే మన్నా? అయినా ఒక్కమా టడుగుతా, కేవలకల్పన సృష్టిలోనుందా అని మనమంతా కల్పనాకథను కునే దింకే ఆధారం లేకపోయినా కవి స్వానుభవనంలో నన్నా వుండి వుంటుంది. అట్లా కాని కథ నేకనైనా కల్పిస్తే వాడు బ్రహ్మకు మించినవాడౌతాడు. ప్రకృతం మా కళాపూర్ణోదయంలో నున్న పాత్రలు కొన్ని కొన్ని, ముఖ్యంగా మూలపాత్రలు ఆర్యసత్కథల్లోవే!

రా : అబ్బబ్బా! ఏం అసావాదితో శ్రీ బ్రహ్మ అన్నారయ్యా మొనగాం డ్లిద్దరు. కవి కల్పన్తో గూడిన కథ మంచి దన్నారు! కాని కథయే గ్రంథన్లో వుందో చెప్పండి? ఒరేవ్! నే నిదే చెప్తున్నా; విను. ఇట్లా అక్కర మాలిన చర్చలు మీ కాలంలో నూటికి సెలగ. పాండిత్యం ఎక్కువయ్యే కొద్దీ చాదస్తం పెరుగుతూంటుంది. నీండ్ల నీమాటపెగ డంకంటె యే అనుభవజ్ఞుడైన గ్రామ్యుణ్ణైనా అడిగితే చిటికలో తేలిపోయేది.

భ : ఎదటివాండ్లమాట నంగీకరించ వేం కర్మమయ్యా!

రా: నీ కెప్పుడూ అదే తెగులు, నీవంది సాగాలని; విని మావాడూరుకోలా, నీవూ ఊరుకోరాదూ. ఏనా పారబడ్డాలే. ఊరుకుంటే నిన్ను చూచేదెవరు?

భ: నీ వూరుకున్నా, నేనూరుకోక పోయినా యిద్దర్నీ ఆంధ్రమే చూచింది; యింకా చూస్తుంది.

రా : చూణ్ణీ, మళ్ళీ మళ్ళీ చూణ్ణీ! ఎంత చూచినా, ఏమన్నాడూ, ఆ రామలింగకవి లింగని కీర్తి హసించు దిక్కుల్ అన్నవాడూరికే అన్లేదని చూస్తుంది.

నే : చిత్తం. మీ ముగ్గుర్లో గర్వాన్నెవ రెక్కువ ప్రదర్శించుకున్నారు?

రా : నే నేదన్నా అనాలనీ, దాన్ని మా భట్టు కాదనాలనీ, మా సూరన్న సర్దాలనీ యీ కలాపంజూచి ఆనందించాలని, వుంటుందా నాయనా నీకు. తెలుసుకోవాల్సిన విషయాలెన్నో వుంటే వెర్రిప్రశ్న లేస్తావ్? అయినా చెప్తా పట్టు; వచ్చింది చల్లకు ముంత నెందుకు దాచాలి? నేనే ముగ్గుర్లోకి గర్విష్టిని. నాకంటే యెవరూ లేదని నేం జెప్పుకొన్నట్లెవ్వడూ చెప్పకోలా. అయినా ఒకమాట జ్ఞాపకముంచుకో— ఏదైనా కలవాడు నా కిదుందంటే దాన్లో గర్వం లేదు.

భ : నాకిదుందికాని, యింకెవ్వరికీ లేదంటే?

రా : ఎవ్వరికీ లేనప్పు డంటేమటుకు గర్వమే ముందీ దాన్లో?

భ : ఇదోయ్ నాయనా సరళి ఏ చిన్న విషయ మొచ్చినా వేలికి జెడితే కాలికి, కాలికి జెడితే వేలికి మెలేసి తనకున్న తర్కప్రజ్ఞంతా విసిరి మచ్చ మాపుతాడు. నీతో వాదించ లేమయ్యా బాబూ!

రా : కొందరి నాల్కకా ప్రజ్ఞుంటుంది

నే : కథల్ను జోడించడం మంచి దంటారా సూరన్నగారూ?

రా : ఆ శంకనుదీర్చమని వాండ్ల నడక్కోయ్ వెర్రివాడా! కథల్ను జోడించి, జోడించి గోలెత్తి ఆంధ్రాన్ని గోలెత్తించారు మహానుభావులు: రామాయణ భారతాల్నొకరు, హరిశ్చంద్రా నలచరిత్రల్నొకరు! వీండ్ల జోడింపేమిటి, వాడెవడో మా వెనుకొచ్చినవా డొకడు ముప్పర్ని పేనాడు మూడుకథల్ను; మరొకడు నాల్గు పుర్లతొణ్ణు తయారు చేశాడో లేదో నాకు జ్ఞాపకం లేదూ! నన్నడుగు దాని విషయంచెప్తా.

నే : చెప్పండి బాబూ, మేమంతా నది మంచిదా కాదా అని కొట్టుకుంటున్నాం.

రా : ఈ మాత్రానికి కొట్టుకోడానికి మీరే పాటివిమర్శకులోయ్. చెప్తా, సావకాశంగా విను:

ఉభయభాషాప్రవీణులైన పండిత కవులకు రెండు భాషల్లో రెండు మూడర్థాలో, ఇంకా యెక్కువర్థాలో గల మాటలు కనీసం కొన్నివందలైనా వచ్చుంటాయ్. పద్యరచనా చమత్కారముంటే వాండ్లు వాట్నక్కడక్కడా గుచ్చి, రెండు కథార్థాలో, యింకా యెక్కువ కథార్థాలో వచ్చే పద్యాల్ను గూర్చి, నీ వన్న గ్రంథాల్ను రచించొచ్చు. కాని ఆ పద్యా లెట్లాటివైనా అర్థమైతేగాని విననింపుగా వుండవ్. వీం డ్లిద్దర్ని అడుగు, కావాలంటే ప్రమాణంజేసి చెప్పమనూ, అక్కడక్కడా వీండ్లు రాసిన రెండు కథలకు సమానార్థ మిచ్చే పాడిపద్యాలు ధారాళంగా, రసవంతంగా నడిచాయో, శ్లేషించినవి నడిచాయో అయితే యీ బాధెందుకంటే యేంజెప్పను? చిత్రకవిత్వరచన్లో నిదొక భాగం. మా కింతొచ్చు నని చెప్పుకోడానికి వీలైనమార్గం. పాండిత్య ప్రకటన కనువైన సాధనం. అంతేగాని అందువల్ల కవి గొప్ప కవి నడానికి వీల్లేదు.

నే : (మిగిల్నిద్దర్నీ) ఏ మండీ తమ రంగీకరిస్తారా?

రా : అడగడం గూడా యెందుకూ—

భ : మా రామకృష్ణయ్యగా రొక్క సారైనా సక్రమంగా మాట్లాడినపుడు?

20-వ పేజీ చూడుడు


**నెరసిన వెంట్రుకలఔషధము**

రంగు పూయవక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని, రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కావిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0; పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

**Kesh Ranjan Aushadhalaya,**
**M. 63, P.O Raniganj (Burdwan.)**

వారి ప్రయాణమునకు ముందు మహోపదేశము చేసి యాశీర్వదించు నని కూడ వార్త వ్యాపించెను. వలస వెళ్లదలచిన జనము చైత్రమా సాంతము నుండియే రాజమహేంద్రవరమునకు గుంపులు గుంపులుగా కూడ సాగిరి. ఇందరు జనమొక్కమారుగా నొకచోట కూడుచున్నందున వారికొరకెన్నియో సౌకర్యములను కట్టడిట్టములను జేయవలసి వచ్చెను. పౌరారోగ్యమునకు భంగము కలుగకుండ చేయుట మొదటి పని. అట్టి నియమములను ఆగంతుకులు తెలిసికొని వానిని పాలించునట్లు చేయుట రెండవ పని. ఇట్లు వలసలు పోవువారు ఎట్టికార్యము లాచరించుటకును వెనుదీయని సాహసులు. అందును సమూహముగా చేరినవారు చేయు దుండగములు పట్టశక్యము కాదు ఇన్ని పనులు నిర్వర్తించుటకు సమర్థులగు రాజభటు లెందరేని అవసరము. ఎక్కువ పని యుండని దూరమండలములనుండి సహస్రసంఖ్యలుగా భటులను రాజమహేంద్రపురము పిలిపించిరి. అశ్వికులు శీఘ్రముగా వార్తలు చేర్చుచుండిరి. గజ బలములు పురరక్షణమునకు కేంద్రములలో నిలిచి యుండెను. పదాతులంతట ప్రసరించి యుండిరి. ఈవిధముగా నెమ్మదినెమ్మదిగా రాజమహేంద్రపురము శాంతి నిలయము, పట్టణపు లక్షణములు లేక మహాసైన్యము దిగిన స్కంధావారమువలె మారిపోయెను.

బౌద్ధుల కన్నిటికంటె వైశాఖ పూర్ణిమ పెద్ద పండుగ. ఆనాడు ప్రతి బౌద్ధసంఘారామములోను, చైత్యములోను, క్షేత్రములోను పెద్ద ఉత్సవము చేయుదురు. ఆ తిరునాళ్లకు నూగుప్రజలు ప్రభలు కట్టుకొని పోవు నాచారము కలదు. చిన్న మ్రొక్కుబడు లున్నవారు వీపుప్రభలు కట్టుకొని వెళ్లుదురు. ధనికులగువారు బండ్లపై ప్రభలు తీసికొనిపోవుట కద్దు. పశుజాడ్యములు వచ్చినప్పుడు బౌద్ధదేవతలకు మ్రొక్కుకొనుట కలదు. నయమైనచో నా పశువులతో శకటముకట్టి యందుపై ప్రభపెట్టి దేవతకు ప్రదక్షిణము చేయింతురు. నావలు నడుపువారు తరచుగా బౌద్ధాభిమానులు. వారు యాత్రికులను తీసికొనిపోవుచు నావలపై పెక్కొలది ప్రభలు పెట్టువారు.

ఇట్లనేక విధములగు ప్రభలున్నను అవి ప్రభాస్వరూపమును నిర్వర్ణించునవి కావు. ప్రభ యొక్క లాంఛనము! ఒక్కొక్కసమితి కొక్కొక్కప్రభయుండును. ఒక్కొక్కశ్రేణి కొక్కొక్కప్రభ యుండును. ఒక్కొక్క గ్రామమునకు గాని మండలమునకు గాని ప్రత్యేక లాంఛనము లుండును. వానితో ఒక్కొక్కశ్రేణి లాంఛనము మేళవించును.

ఏ వృత్తికి సంబంధించిన ప్రధానసాధనములు ఆ వృత్తిచే జీవించువారికి పూజ్యదైవతములు. పడవనడపువాడు అనుదినము పడవకు నమస్కరించి పడవ సాగించును. కుమ్మరి(?)వాడు చక్రమును పూజించును. మగ్గము సాలీనికి పవిత్రము. మంగలి పొదిని దైవముగా భావించును. శిల్పికి బాడిత, ఉలి, సుత్తి, దిమ్మె, ఇత్యాదులు దైవతములు. తెలుకులకు గానుగ, చాకలికి బాన, గౌడుకు తాడి, గొల్లకు కంబళి— ఈ విధముగా నెన్నియేని పూజించును. కర్షకుడు ఏటేట నాగలిని కోలేరును పూజించి ఏరువాక సాగించును.

ఇట్లే వర్తకశ్రేణులకుగూడ వర్తకద్రవ్యమును బట్టి ప్రభాలాంఛనము మారును. ఈ వర్తకసంఘములకు సమయములనియు నామాంతరము కలదు. పదునెనిమిది సమయములు ప్రసిద్ధమైనవి కలవు. వ్యాపారముచేయు దినుసునుబట్టి సమయము భేదించును. 'సమయము'న కొక లాంఛన ముండును. అదియే ఆ 'సమయప్రభ.' అయ్యావళీ వర్తకసంఘమునకు నెద్దువంటి యాకారము గల 'వజ్రభైషిగ' చిహ్నము.

ఎవరి లాంఛనము వారి ప్రభాచిహ్నము! బౌద్ధ చిహ్నములకు బుద్ధవిగ్రహము, బోధిద్రుమము, అపసవ్యమగు స్వస్తికాకారముగల ధర్మచక్రము. ఇందులో నొకటిగాని కొన్నిగాని యన్నియుగాని బౌద్ధప్రభ లన్నిటిమీద నుండును ఏ మండలమువారిది, ఏ శ్రేణివారిది, లేక, ఏ సమయమువారిది తెలియజేయు చిహ్నములు గూడ నుండును. ఒక్కొక్కతరి గ్రామ పుర సంజ్ఞలుగూడ నుండును. ఈ సంజ్ఞలు మారవు. చిత్రకారుల యూహకొలది వాని యలంకారములు మారవచ్చునే గాని స్వరూపము మారదు. తద్జ్ఞులైనవారు ప్రభ చూచినవెంటనే యది యెవరిదో తెలిసికొన గలరు.

బౌద్ధుల తిరునాళ్లలో ప్రారంభించినది శివాలయములకు చేరు భక్తజనములుగూడ నవలంబింప సాగిరి. వానిలో బౌద్ధచిహ్నములు తీసివేసి శైవచిహ్నము లెక్కించిరి. రంగురంగుల చిత్రములతో నీ ప్రభ లెంతయేని నయనాకర్షకముగ నుండును. చిత్రరచనలో సమర్థులగు చిత్రకారుల కందుకై విశేష ధన మిచ్చువారు.

వలసలుకూడ ఉత్సవములనే అనుకరించుచుండెను. ఒక్కొక్క జట్టు ఒక్కొక్క ప్రభ కట్టుకొని వచ్చుచుండిరి. ఆ వలస పోవువారిని కడసారి చూచి సాగనంపుటకు వారి బంధువులును బహుదూర మనుగమించుచుండిరి. ఈ వలసలు వీరోత్సవములవలె పరిణమించును. ప్రభలు దారివెంట పట్టణములలో పల్లెలలో నూరేగును. అవి ప్రధానాలయములలో నాగును. కొందరు వీరావేశముతో వీరాంగము వేయుదురు. సమగ్రులగు వారు ఖడ్గములు చదువుదురు.

ఈ నాడు అమరావతి నుండి వేంగి పట్టణము మీదుగా రాజమహేంద్రవరమునకు వలసజనము వచ్చిరి. వారివెంట నొక పెద్ద ప్రభ వచ్చెను. అది పుర వీధుల నూరేగుచుండెను. దానిపై ప్రత్యేక లాంఛనము వ్యాఘ్రము. ఖడ్గములు చెప్పువారు సమగ్రులనేకు లుండిరి. ఒకడొకచోట చెప్పిన మరియొక డింకొకచోట చెప్పుచుండెను. అందులో నొక డిట్లు ప్రారంభించెను. అతడు ఖడ్గము చేతబట్టి ఆవేశముతో చెప్పుచుండ డోళ్లు మ్రోగుచుండెను. నుత్య శేరభశబ్దములు మిన్నుముట్టెను.

హుమ్మని గాండ్రించి
హాళ్ళరభ ! హాళ్ళరభ !
యొక బొబ్బవేసినక్
హాళ్ళరభ ! హాళ్ళరభ !
చంద్రుడే మినుమీఁద
హాళ్ళరభ ! హాళ్ళరభ !
చదికిలబడు !
హాళ్ళరభ హాళ్ళరభ !
వన్నె వన్నెల మేని, చిన్నెలు పలక్షింప !
కన్నులే పోవును చిన్నపులికి
భద్రగంభీరమా రౌద్రాకృతిం గాంచి,
క్షుద్రజంతువు నేల జొచ్చిద్రవ్వు
ఒకసారి కనువిచ్చి, యొడలు జృంభణచేయ
దడదడ మని భూమి దడకివోవు !
మారవవిద్రావణాకారఘోరశత్రు
దారణాకార వ్యాఘ్రావతార, శరణు !
వీరసారంగ బౌద్ధవిహారసిద్ధ
నాగహార ప్రవృద్ధపున్నాగ శరణు !
హాళ్ళరభ ! హాళ్ళరభ ! హాళ్ళరభ !

# పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి

(10 వ పేజీ తరువాయి)

సూ : రామకృష్ణుడండి నిజమే: దాన్లోగూడా మంచి సొడుగు లుంటాయ్. కొందరికా కవిత్వం సహజంగా దొరుకుతుంది, కొందరికి ప్రతిష్ఠిస్తుంది.

రా : మా పద్యాల్నే మళ్లీ చదవ నంటవే యితర గ్రంథాల్నేం జూచావయ్యా?

సూ : నీ కొంటెతనం మానవు కదా! మిగతా వాట్ని చూడకుండా రచనాకౌశలానుభవమున్న వాడనగ్గ మాటకన్నా యెక్కువన్నా నా!

నే : మరొక సందేహం! రామకృష్ణయ్యగారూ! మాకు కొబ్బరికాయంటే యిష్టమా, మీ పాండురంగమాహాత్మ్యాన్ని నారికేళపాకంలో ఉంపారు?

రా : ఏమి టా ప్రశ్న? కొబ్బరి కాయంటే యిష్టంలేని అభాజను డెవడు? తీ పొచ్చింపా, కొంచెం పీచు దీసుకుని, పై చిప్పను పగలగొట్టి లోపలి నీళ్ల న్దాగి, కొబ్బరి నారగించలేరూ? ఎప్పుడూ ద్రాక్షపండ్లకు మల్లే నోట్లో కా దేసుకుని, ఆహా, తియ్యగా వుందని తలూపే చప్పిడి పనే యిష్టమైందా మీకు? ఇట్లాటివాం ష్టతి రసాల్నే మాగిస్తారా? ఇంకొక మా టడుగుతా: సంఘంలో బట్టిప్పుకు తిరిగితే బాగుంటుందా, తగుమాత్రం వస్త్రధారణం బాగుంటుందా— అట్లాగే కవిత్వంలో బంగన బయలు కవిత్వ మిష్టమా, అర్థం కొంచెం గూఢంగా నుండే దిష్టమా? కవిత్వం ద్రాక్షాసవం గాదని తెలుసుకోలేరూ?

నే : అదేమిటండీ, పుట్టెతిమంటే, పూర్వోత్తర మెత్తుతారూ! మీ కష్టమా, అంటే యిదంతా చదివారు.

రా : చదవక, నీ భవ విమర్శ కనుకూలించే పరిస్థితు లమర్చి మాట్లాడ్దా ననుకున్నావేం?

భ : (నాతో) ఖబడ్దార్! (రామకృష్ణుడితో) లాకపోతే, కవిత్వం నలుగురికి అర్థం కావక్కర్లేదా అని ఆయనడిగితే యేమిట్లో సోదెందుకయ్యా?

రా : నలుగురికీ అంటే?

నే : చదువుకున్నవాండ్లకు.

రా : చదువుకున్నవాండ్లంటే ఓనమా—లు జదువుకున్నవాండ్లకా; అర్థజ్ఞానం కుదిరిందాకా చదువుకున్నవాండ్లకా?

నే : రెండోరకం వాండ్లకే.

రా : రెండోరకం వాండ్లంటే, మా మీ కాలాల్లో భేద ముంది: మా కాలంలో పంచకావ్యా లు చదువుకుంటే ఆ జ్ఞానం కుదిరేది. మీ కాలంలో పెద్ద పరీక్షలు పాసయినా కొన్ని సుమతీశతకం పద్యాలే అర్థం కావుగా? అందుకని మా కాలంలో నట్లాటివాండ్లకు కొంచెం మాలోచిస్తే మా కవిత్వ మర్థమయ్యేది. మీ కాలంలో వాండ్లకన్నావ్, ఇట్లాటి భాషాజ్ఞాన శూన్యశిరోమణు లవుయిస్తా రని మే మనుకోలేనపుడు వీండ్ల కనుకూలించేవి వ్రాయలే దన్న నింద మామీంద కుకదా. అప్పటికీ మీ కాలంలో అందరికీ అన్నీ అర్థమయ్యేవా అంటే చాలా పద్యా లర్థమయ్యేవి. అన్నీ యెవ్వరికోదప్ప అందరికీ యెప్పుడూ అర్థంకావు.

నే : చిత్రం. నాకు నచ్చజెప్పారన్నమేం, బుద్ధొచ్చేట్ల చెప్పారు. ఇక సూరన్నగారూ, ప్రభావతీ ప్రద్యుమ్నం కథను పరిశీలిస్తే కొంచెం ఆంధ్రనైషధా న్ననుసరించిన ట్లుంటదే!

సూ : అవి, కొంతచర్చ మీ కాలంవాండ్లు చేస్తున్నమాట గత్యాగత్య, మాకు తెలిసింది. ముందీ అనుసరణ సంగతి: ఆంధ్రనైషధాన్ననుసరిస్తే నది నన్నయభారతా న్ననుసరించింది. కొన్ని నన్నయనాక్యాలే వున్నాయ్ దాన్లో— అటువైన ఆంధ్రనైషధం శ్రీహర్షు ణ్ణనుసరించింది. శ్రీహర్షుడు వ్యాసు ణ్ణనుసరించాడు. వ్యాసుడు విన్నదా న్ననుసరించాడు. ఇట్లా మూలాన్ని లాగుదాం ప్రద్ధానికి. దానివల్ల మూలం దొరికిందనే సంతోషం కొంత, ఫలానికవి కడుగొప్పవాణ్ణనుకున్నాడు, వీడి బ్రతుకు కైటబయట బడ్డది, ముందా యాన వాతలేకుంటే వీడేం జేయగలిగేవాడు—అని వీణ్ణి తిరస్కరించడాని కవకాశముంటుంది. అదెప్పుడుకరిస్తుంది—ఆ కవి తాను ఘనుణ్ణని గర్వపడితే, లేకుంటే ఆతను గట్టివాడని అంతా బ్రహ్మరథం పడితే. నా విషయంలో నా రెండూ లేవే! నేను రాఘవ పాండవీయంలో 'శ్రీవిద్యానుకంపా ఘనబుద్ధి జూపెద చమత్కృతిమత్కృతిమత్కృతిత్వముల్' అని చెప్పకున్నా. ఇక నా బ్రహ్మరథ విషయం నాన్నెవరూ పట్టలేదు. ఎవరైనా ఊసుబోక పట్టినా నా తర్వాత వారు, అది నా దోషం కాదే? ఏదో యెవరైనా పెద్దవారడిగారనో, నాకు ధనసహాయ మక్కరుండి అంకితరీత్యా సమకూర్చుకుందామనో, లేక పోతే ఏదో తోచి వ్రాద్దామన్న వాంఛచేతనో వ్రాశాగాని, నా గ్రంథాలన్నీ అంతకన్నా యేదో మహాకార్యం చేస్తున్నామని అనుకోలేదు. ఇంతకూ, నావ కోస మనుకరణాంచే అందాం, దాన్లోమటుకు మించు చూపించరాదూ? వట్టి చప్పిడి అనుకరణ లోకానికి రుచించి గ్రంథాన్ని నిలుపుతుందా? మరొకటి, సృష్టిలో అనుకరణ లేం దెక్కడ? ఎందుకీ వ్యర్థ పరిశోధనా విభూతి?


రా : బాగా చెప్పావయ్యా సూరన్నా! ఇంతకూ మావాడి గ్రంథంలో వాం సొకటేగా నైషధంలోది. దాన్లో వుంది దీన్లో వుంది కాబట్టి యీయ నాయన్ననుకరించాడనా? మావాడి కవిత్వంసంగతి నేం జెప్తా విను:—ఇతని గడుసుదనం సంగతి చెప్పనప్పు డితని కవిత్వం సంగతి కొంత చెప్పా. మిగతాది కావలసింది యితనే రాఘవపాండవీయంలో నిందాకన్న పద పాదంలో జెప్పకున్నాడు. ఈయ నేం స్వతంత్ర పంథ నేర్పాచ్చ నని యెక్కడా చెప్పకోలా. కాని కథ నడిపించే చమత్కారం తిక్కనగారి తర్వాత నీయనకే వుందని నేను ఘంటాపథంగా చెబ్తా. ఆ హంస, దాని మచ్చమాయా, యెట్లా మాట్లాడుతుందీ, ముద్దుల మూట గట్టూ మాట్లాడుతుంది! అంతేనా, కళాపూర్ణోదయం— నీయన చూపిన సంభాషణా కౌశలం జూడూ! మిగతా కవిత్వాంగా లన్నావ్, ఆంధ్రలోకాని కంతా విశదమే. ధారాశుద్ధి, భావపటిమ, కల్పనాచమత్కారం యింకా యింకా, మావాడు...ఇంత కంటే యేమీ చెప్పలేను. [సశేషము]

తిలక్ మిస్కి ఇంగువ

వెల పౌను 1 కి
రు. 2-14-0 లు.
తయారు చేసినవారు

గోపాల్‌జీ చాంపిషీ అండ్ కంపెనీ,
30, గోవిందప్ప నాయక్ వీధి,
జి. టి. మద్రాసు.

క్షేమవరమునందు స్టాకిస్టులు:
కరమూరి సూర్యనారాయణ మూర్తి & శ్రీరామమూర్తి
పెరుమల వరదయ్యా సన్సు.
బొండాడ సూరయ్య,
ఆకుల సుబ్బయ్యా శంకర మునలయ్య
సన్నిధి రామారావు & సత్యనారాయణమూర్తి.



జీవితమునకు క్రొత్తకాంతి!

వందిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము

ఈ ఆనంద సంసారం
ఒక ఆరోగ్య చిత్రం. జీవామృతము బలవర్ధ ఔషధం.
స్త్రీలూ, పురుషులూ సేవింపవచ్చును. ఇది జీవితమునకు క్రొత్తకాంతి నిచ్చును, దేహమునకు చురుకుదనమునిచ్చి దేదీప్యమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఆయుర్వేదాశ్రమం, [illegible] మద్రాసు

## గొప్పవారితో గుసగుసలు

# పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[మునుపటి హంపీ విఠలాలయ మంటపంమీదే క్రిందటి సంభాషణ సాగిస్తూ పింగళి సూరన్న భట్టుమూర్తి, తెనాలి రామకృష్ణులు, దగ్గరలో నేనూ]

నే: చిత్తం. అయితే తమ గ్రంథం కథల కుదిలా గుందే?

రా: నావెంట బడ్డావ్! కథలు గుదో గదో బాగుందా, లేదా? నేనేం కావ్యం రాస్తున్నాననలేదే? కవిత్వమంటే నా అభిప్రాయ మిదివరకే చెప్పానా? ఆమంత్రి రాయమని పోస్తే రాసా, పాండురంగస్వామి మహత్తు నొక పురాణంగా. దాన్లో నెన్నో ఉపాఖ్యానా లున్నాయ్. అవన్నీ బాగున్నాయనే నే ననుకున్నా—ముఖ్యంగా నిగమశర్మోపాఖ్యానం. నా తత్త్వం మీరంతా బాగా యెరుగరు: ఏదో అంటూ చేస్తాగాని, అది పదిమందికి నచ్చుతుందా లేదా అని రంధి పడను. నచ్చితే సంతోషమే లేకపోతే విచారంలేదు.

భ: ఆ సంతోషంమటు కెందుకో అంత నిర్లిప్తతా స్వభావుడవు?

రా: మళ్ళీ మొదలా. సంతోషమనే తెగులు, తినే ఉప్పూ కారంవల్ల సంభవించింది. (నాతో) నా కవిత్వ విషయం కొంత యిదివరకే చెప్పా గదా నారికేళ చర్చలో.

నే: చిత్తం—తమ పద్యాల్లో మారుమూల పదాలు 'కద్రూజాంగద', 'ప్రాసగువిత్తువంటి', 'ఉత్కోచుడు' ఇట్లాటి వెన్నో ఉన్నాయొక గంపెడు. అట్లాటి పదాలు ప్రయోగిస్తారేం? పాఠకమే అర్థంగాక కొట్టుకుంటూంటే దానికి తోడీ పదాలుకూడానా?

రా: ఒరేవ్, నీకు పొగరుగూడా వుందిరా! నోటి కేదొస్తే అదంటావ్; నీ స్వభావమే అదనుకుంటా, పాపం! ఈ సందేహాన్ని కొబ్బరికాయను బద్దలుకొట్టినపుడే కొంతవరకు తీర్చా. అయినా విపులంజేస్తా విను. మారుమూల పదాలేమిటి? కవి నిఘంటువును దగ్గరబెట్టుకుని యేరి వ్రాయడు వాడి అభిరుచిసిబట్టి వాడు చదివే టప్పుతో వినేప్పుడో కొన్ని మాటలు బాగున్నాయనుకుంటాడు. అవి వాడి జ్ఞానంలో జీర్ణించి కవిత్వం చెప్పేటప్పుడు వస్తాయి వాడికి. వాట్ని వాడుతాడు. అంతేగాని ఇంకా పు రెక్కిద్దామని వాడడు. అట్లా వాడితే పద్యం పట్టిస్తుంది. అట్లా పట్టిచ్చే పద్యం నా దొక్కటి చదువూ వింటూ. త్రికరణశుద్ధిగా కూర్చుని చదువుకోక, పేలపిండి మాటన్నట్లు, అవే లేవు కాబట్టి యీ కవిత్వం బాగుండ్లే దనడం మీకే తగిపోయింది.

నే: అదేమిటండీ, శ్రీహర్షుడు నైషధం వ్రాసి తీసికెళ్తే సరస్వతీదేవర్థం కాలేదని లేచిపోతూ, కొంతకాలం రాత్రుల్లో మినపకుడుం దని గేదె పెరుగు తాగమన్లా! అట్లా చేసేంతర్వాత వళ్ళీ వ్రాపితీసికెళ్తే ఆమె అర్థమాతుందని ఆమోదించలా!

రా: అరె మీ తెలువు తెల్లవారా! అప్పటికి మటుకర్థమై చచ్చిందా తేలిగ్గా! 'నైషధం విద్వదౌషధం' అంటే అర్థం సరిగ్గా తెల్సుకోండి. ఇప్పటికీ శ్రీహర్షుడి నైషధం, వ్యాఖ్యాత సహాయంలేకుండా నా కర్థమాతుం దనే పండితుణ్ణి చూపించు. నీ మినపకుడుం గేదె పెరుగూ హాసు గాని. ఇంకేం, మీరంతా యిప్పుడు కాఫీ హోటళ్ళకెళ్ళి ప్రొద్దున్నే యిడ్లీ దింటున్నారుగా! అంచేతనే మీ కవిత్వాలు పేలపిండిలా గుంటాయ్! మా కవిత్వమంటే మాకర్మం.

నే: ఏదైనా అడిగితే తలవంపుకునేటట్లు చేస్తారు గదా!

భ: అదీయనకు పూర్వాశ్రమంలో జాడ్యం గాని అత్యద్భుతమైన కవిత్వం చెప్తాడు. అదే యనప్పుచ్చు గాస్తుంది.

రా: హూఁ లాకపోతే నాయనమ్మ లేం చేసారో!

నే: ఏమీచేయలేరు; కోపంటే తలగాస్తుంది కానీండీ! భట్టుమూర్తిగారూ, మీ వసుచరిత్రలో కథేలేదేమండీ?

భ: మీతానికి యమడవ్! యిప్పుడు నా భరాతం పదూన్నావ్:

నే: అబ్బే, సందేహనివర్తికోస మడుగుతున్నా.

భ: కథాన్నే లేనిమాట వాస్తవం. అదే నా గ్రంథానికున్న అందాల్లో నొకటి.

నే: (-శ్చర్యంతో) అదెట్లాగండీ! కథ తక్కువుండడం ఏ గ్రంథానికైనా అందాల్లో నొకటెట్లా గౌతుందండీ?

భ: అదే గ్రహించాల్సిన విషయం. కథ తక్కువైనంత మాత్రంచేత అందంగా లేదా మా గ్రంథాన్ని చివర్లాదాకా చదవడం మానారా మీరంతా? అట్లాటప్పుడు కథాలోపం ప్రధాన ప్రశంస కాదుకదా?

నే: అర్థమైంది కాని రామకృష్ణయ్యగారిని వికటు లన్నారు, మీరూ ఆజాతివారే!

భ: వికటత్వ మేమాత్రమైనా లేకపోతే కవేగాడు - అది మితిమీరకూడ దన్నాం గాని.

రా: అదో దెప్పిపొడుపు.

నే: సరేగాని, ఆంధ్రకవుల్లో సీసపద్యం బాగా నడిపినవా రెవరండీ?

రా: రామచంద్రా! ఏదో వివాదాంశమే శంకేం కర్మమోయ్, నీకు? చెప్పండయ్యా చెప్పండి. చివరకీ రావడం మంత్రసానమయ్యేటట్టుంది.

సూ: నేనీ విషయం చక్కగా విచారించలా. ఎక్కణ్ణో తప్ప నే నర్థ ప్రధానంగా పద్యాలు నడిపా.

రా: అంటే అంతా అర్థాన్ని పాటించకుండా, గమనాన్నే ప్రధానం చేసుకున్నారని ధ్వనా?

సూ: నా సమాధానంలో ఆ అర్థంగాని, నీవు స్వభావంచేత నెప్పుడూ లాగే ధ్వనిగాని లేదోయ్: నాసంగతి నే జెప్పుకున్నానంతే.

రా: నీవుచెప్పవయ్యా భట్టుమూర్తీ, చివరకు నేజెప్తా.

భ: సరే అట్లాగే చెప్పవయ్యా, చివరకు వెక్కిరించడాని కేదో ఉపాయ మన్వేషిస్తూంటుంది నీ మాయమనస్సు; పాపం నీవేంజేస్తావ్. నేసమాధాన మిస్తా విన్నాయనా:-వ్రాసిన గ్రంథంలో ఒక్క సీసపద్యాన్నయినా చక్కగా నడిపించని కవిగాని, గ్రంథంలోనున్న సీసాలన్నిట్లో కనీస మొకటి రెండుపాదాల్నయినా బాగా నడిపించని కవిగాని యెవ్వడూ వుండడు. కాబట్టి నీసందేహాంశ మేమౌతుందంటే వ్రాసిన సీసపద్యాలన్నిట్లో నెక్కువసంఖ్యను, వాట్లో నెక్కువ సంఖ్య పాదాల్ని ఎవ్వడు కూర్చాడా అని. దానికి నాకు తోచిందేమిటంటే—శ్రీనాథుడు ముందు, తర్వాత నేను...

రా: ఉహూఁ, (గొంతు సవరించుకుంటూ)

భ: ఉండవయ్యా బాబూ, నీతో చావొచ్చింది—తర్వాత మా రామకృష్ణయ్య.

రా: రామకృష్ణయ్యంటే, అయన తర్వాత నీ తర్వాత నేనా! నాకు మూడో స్థానమా? ఆ కీర్తిలో అగ్రతాంబూలం మాయనకా, ద్వితీయం నీకా, తృతీయం నాకా!

భ: అగ్గినీ తొందర బంగారంగానూ, చివర దాకా వినకుండానే యీ అరిటింపు! తర్వాత మా రామకృష్ణయ్య అటానూ న్నామని. అయితే-

రా: అయితే వచ్చింది: ఏదో వుంది.

భ: అబ్బబ్బా! ఇదేం తొందర! కొంచెమాగి వినవయ్యా! శ్రీనాథుడు నేనూ ఎంతమార్చినా ఏపాదంలోనో మా సీసం పడిపోతూం టుంది నడకలో. మా రామకృష్ణయ్య మటుకెక్కణ్ణో తప్ప పాద మట్లా పడిపోకుండాకూర్చాడు.

రా: అంటే మీ రేసినన్ని తప్పటడుగు లెయ్యలే దన్నమాట! భేష్, బాగుంది నే నొప్పుకున్నా! నాయనా, మూర్తితో నే నేకీభవించా. ఈవిషయంలో ఇక నీవు నన్నడగక్కర్లేదు. భేష్ మూర్తీ, బాగా చెప్పావోయ్! బలే, బాగుంది.

భ: (చిరునవ్వుతో) ఆహా, యేం సంబరమయ్యా!

రా: సంబరంగా కేమిటోయ్? నీనోట అట్లాటిమాట రావడంకంటే నా కేం గావాలి?

నే: చిత్తం. చిత్రకవిత్వ మెవ్వరిది బాగుంటుందండీ ఆంధ్రంలో?

రా: దీనికి సమాధానం నేం జెప్తా విను. నే జెప్పబోయేదాన్లో నేను చిత్రకవిత్వం చెప్పలేదని కాని, చెప్పలేననికాని యెక్కడా లేదు. అది అనధిగా బెట్టుకుని చెప్పినవాణ్ణి కానన్నమాట గ్రహించు. ఇక విను:-ద్వంద్వకథల చిత్రకళ నట్లాగుంచు. దాని తంతువేరు. దాన్ని నీరిద్దరు బాగానే చెప్పారనాలి, దాన్లో సహజత్వాన్ని మావా డెక్కువపాటించినా. ఇక శ్లేష కవిత్వ విషయంలో అగ్రతాంబూలం మా భట్టుమూర్తికివ్వాలి: ఎక్కడా పట్టకుండా ఈయనకు శ్లేష సహజమా అనుపిస్తుంది. ఆ శ్లేషను యమకాల్లో గమకాల్లో నిమిడ్చి చక్కగా జెప్పాడు.

నే: అయితే, శ్రీభూపుత్రి పద్యానెక్కిరించారేం మీరు.

రా: ఏం జెయ్యమన్నావ్: ఎప్పటిదో తవ్వుతావ్! మా గోలవేరు, మీగోలవేరు. ఆక్షేపిస్తేగాని మంచినీళ్ళు పుట్టేవిగావు మాకు మా కాలంలో. ఆక్షేపణ కింకేం దొరక్క అట్లాగన్నా: అంతా నవ్వుకుని నన్ను చమత్కారి వన్నారు.

భ: చమత్కారంగా మాట్లాడేవాడికంటే బోళావాడుండడు నాయనా? రామకృష్ణయ్యా, నాకు మహదానందమైందయ్యా నీవన్నమాట.

రా: నిజం చెప్పడాని కేమిటోయ్ మూర్తి! నే నేదో కాలక్షేపంకోస మంటా! ఒకటన్నా ఒకటిపడ్తా, ఒకటేసంతోషంతో.

సూ: అందుకనే నెగ్గుకొచ్చావ్, అంతమంది ఘనుల్లో.

నే: చిత్తం. రామకృష్ణయ్యగారూ, ఆ గోలేమిటండీ తమకూ తాతాచార్లగారికీని? రామలింగడి కథలంటూ మేమంతా నవ్వుకుంటూ వింటాం చదువుకుంటూ మెప్పుడూ!

సూ: }
భ: } (ముసిముసి నవ్వులు నవ్వుతారు)

రామ: అడిగావ్ నాయనా, యింకా ఆ విషయాలడగలేదేమాని చూస్తున్నా! వాట్ని చెప్పకుండా పారిపోదామంటే కుదిరింది కాదు. కానీ చెబొపట్టు: తాతాచార్ల వారు రాయల వారి గురువు. నేను రాయలాస్థానంలో కవిని. వారు మహాపండితు లని నాకు గౌరవం. నేను కొంటెవాణ్ణి కవి నని వారికి విపరీత భయం. నే నెప్పుడైనా కొంటెతనానికి తమమీద పద్యం జెబితే నది ఊరిమీదబడి అల్లరౌతుందని వారికహోరాత్రమూ వ్యగ్రమునుపు. దానిక్కారణం నే నెవర్నీ లక్ష్యం చేయకుండా వాండ్లమీద పద్యాలు విసురుతుండడమే!

ఇదంతా కనిపెట్టా దొక తుంటరి. కనిపెట్టి వారి నాటలు పట్టిస్తూండేవాడు. అవి వూరిమీద బడ్డాయ్! నా గ్రహచారవశాత్తు ఆ తుంటరి సరిగ్గా నన్ను పోలుండేవాడు అందుకని ఆ అల్లర్లన్నీ నా మెడకు తగులుకొన్నాయ్! ఆ తుంటరే నీవన్న రామలింగడు. వాడిదీ తెనాలే. ఇంటిపేరు దాచుకొని ఆ విధవ తెనాలిరామలింగణ్ణని వాడుకునే వాడు. వాడూ బ్రాహ్మడే; వైదికి; బ్రహ్మచారి: కొంచెం డొక్కశుద్ధి వున్నవాడు తెలుగులో సంస్కృతములో పద్యాలు చెప్పగలిగేవాడు చూపిస్తే అంటుకుపోయే తెలివితేటలు కలవాడు. వాడి కొచ్చినన్ని కుయుక్తు లెవరికీ రావు. నా శిష్యుణ్ణని చెప్పుకుని తెనాల్నుంచి నా వెంటబడి విజయనగర మొచ్చాడు. ఆ నగరంలో నే నెక్కడికెళ్ళినా నా వెంటనుండేవాడు. నే నెట్లా మాట్లాడేది యేంజేసేది అన్నీ చూస్తుండేవాడు. త్వరలోనే సంగతంతా గ్రహించి నాకుమల్లే వేషంవేసి నా పరోక్షంలో నాకుమల్లే ప్రవర్తించడం సాగించాడు. బాగా యెరుగున్న యిట్లాటి వాండ్లు తప్ప మిగిలిన వాండ్లంతా వాణ్ణే నే ననుకునేవారు. అట్లాటివాడేం జేసినా కొంపదీయలేదూ!

ముందు తాతాచార్ల మీద సాగించాడు. తర్వాత ఊరిమీద బడ్డాడు. ఎట్లాగో వాడని కొన్నాళ్ళకు బైటపడ్డది. కొంతకాలానికి వాడిమీద పితూరీ లేని ఘడి యుండేది కాదు. ఛీ విధవా అని వాణ్ణి కొట్టబోతే మా అమ్మ, భార్య అడ్డ మొచ్చేవాండ్లు, 'పోనీండి పాప మంటూ'. ఎందుకంటే, ఆ అపాత్రుడింట్లో అరవచాకిరీ అంతా సర్దుకునేవాడని. ఏం జెయ్యను? ఇంటివాండ్లనా కాదన్లేను! పరాయివాండ్లనా పితూరీ చెయ్యొద్దన లేను. నాకు రోజూ ఆ విధవ చేసే కోతిచేష్టలు సర్దుకోవడమొక మహాకార్యమైంది! ఏం కర్మ మొచ్చిందిరా అని అనుకుని ఊరుకునేవాణ్ణి.

ఇట్లా ఉండగా ఒకరోజేదో—ఆ సంక్రాంతి పండగొచ్చింది. ఏటికి స్నానాని కెళ్ళాం. నేను స్నానం చేస్తుండగా 'అయ్యా, మీరు ప్రభువులు. నేను వైదీకపాణ్ణి. సంక్రమణపుణ్యకాలం దానానికి యాచిస్తున్నా' అన్నాడు. నవ్వొచ్చి 'యేంకావాలో కోర' మన్నా. 'ఇస్తారా' అన్నాడు. 'ప్రభువైన తర్వాత తప్పుతుందా' అన్నా. 'చిత్తం. వాగ్దానం జ్ఞాపక ముంచుకోండి తర్వా తడుగుతా' నన్నాడు. 'ఓరి గాడిదా, సంక్రాంతి ఘడియ మించితే నాకు దానఫలం దక్కద్దుట్రా' అన్నా. 'వాగ్దానం చేశాను, జ్ఞాపక ముంటుంది, అనండి దానఫల మెక్కడికీ పోదు. నియోగ్యులు మీ కేంతెలుసు, వైదీకపాణ్ణి అంతమాత్ర మెరుగనా' అన్నాడు. వాడి తెలివికి నవ్వుకుని, రహస్య మేమిటో చూద్దా మనుకుని సరే నన్నా.

నే: ఆ, యేమిటోనండీ అది.

రా: వినవోయ్! నేను వా డడిగిందాకా ఆగితే, నీవు నే జెప్పేందాకా ఆగలేవ్?

తర్వాత మధ్యాహ్నం భోజనానంతరం మంచం మీద పడుకుని భుక్తాయాసం తీర్చుకుంటున్నా. రోజూ వచ్చినట్టే వచ్చి కాళ్ళదగ్గర కూర్చుని సంవాహక మారంభించాడు. తాంబూలం నములూ, ఏదో శ్లోకం జదువుకుంటూ, వాడు కాళ్ళు బట్టే చమ్మదనంచేత శ్లోకాన్నిమరచి 'ఒరే, భడవా రామలింగా, యేం బాగా పిసుకుతున్నావురా కాళ్లు' అన్నా. అనడం తరవాయి ఠరీ బాగా పట్టూ 'ప్రభువులవారు, ప్రొద్దుటి దాన' మన్నాడు. 'అడగరా, నీవే మడిగినా యిస్తా' నన్నా. అశేటప్పటికి గభాల్న లేచి నమస్కరించి 'స్వామీ రోజూ నూరు తప్పులు కాస్తా మనండి' అన్నాడు.

సూ: }
భ: } (పకలబడి నవ్వడం)
నే: }

రా: మీ నవ్వు చల్లగా వుండా వినండి. యేం జెయ్యనూ? మించి మాటిస్తిని పీకొచ్చింది! మాట తప్పకూడదు. నా ప్రాణాని కరికాగూడదు! సరే ననుకుని "ఒరేవ్ మాయలమారీ, నే నిజమైన ప్రభువును గాను. నీవు నిసలైన బ్రాహ్మణుడవౌనా కాదా" అన్నా. చిత్త మన్నాడు. "కాబట్టి మాట తప్పనుగాని, దానాన్ని కొంచెం నియమిస్తా. నీవు సామాన్యుల పట చేసే చిన్న తప్పుల్ని కాస్తాగాని, పెద్దవాండ్లమీది కెళ్తే అమ్మగా ర్గొద్దన్నా దేహశుద్ధి చేసి పాతరేయిస్తా" నన్నా. "ఇంకేం, నాకదే ఇంకేం, కావాలని వాకిట్లోకెళ్ళి నాట్య మారంభించాడు ఊరంతా చూచేట్టు. దార్ని పోయేవాండ్లు, ఇరుగుపొరుగువాండ్లూ అంతా గుంపుగూడారు. నేనెవరూ చూడకుండా సైగచేసి తలు పేయించి, యేమిట్రా విధవా అల్లగన్నా. 'ఈ నాటి మొదటి తప్పు క్షమించండి స్వామీ' అన్నాడు. మంచంమీదబడి పొట్ట పగలనవ్వి లోపల భోంచేస్తున్న మా వాండ్లను గాబరాపెట్టా. వాండ్లూ విని భోజనమాని నవ్వ మారంభించారు పొట్టలు పగిలా.

మేము: (మొదటి తప్పన్నప్పట్నించీ నవ్వుకున్నవాండ్ల ముఖకాంతివిన్ని) మొత్తానికి తగ్గవాడే, మీమీదే ప్రయోగించాడు.

రా: ప్రయోగించడమేమిటి! కొన్నాళ్లలో పితూరీల బాధపడ్డాక సింహద్వారాన్ని బంధించి దొడ్డి దార్నే రాకపోక లేసుకుంటూ, వాకిట్లో నౌకర్నొకణ్ణి పెట్టి ఎవరొచ్చినా యింట్లో లేరని పింఛమికొవాల్సొచ్చిందంటే! ఆ వెధవ, ఆ తుంటరి, రామలింగడు. నా పేరు రామకృష్ణుడు. లేకపోతే నాయనా, అరు శాస్త్రాల్లో పడినా, కొద్దో గొప్పో వేదం నేర్చుకున్నా, ఏదో పేరు సంపాదించుకున్నా. అట్లాటి ముండాకొడుక్కి చిలిపిగో లేమిటీ!

నూ: ఇదా, రాయలవారి నూరుతప్పు లివాం! 'నాకు ప్రభువువారు నూరు తప్పులకినా మిచ్చారిచ్చా' రని వాడే వాగుడు!

రా. సరే, అంతట్లో అయిందీ మాయ వెధవ! వీడు చేసే తప్పు లెక్కకొడానికంటేకంతా రావడం నేను లేనంటం కొన్నాళ్ళు జరిగేటప్పటికి ఈ మొత్త విజయనగరాన్నంతా. కొలిక్కి తెనూ. సే భరించలేక కొంతమంది రాయల్లో మొరపెట్టుకున్నారు. పిలవండి రామకృష్ణుణ్ణన్నారు. చూడగానే "ఏమిటయ్యా యీ గోల: ఊరంతా నీ వేవేవో అల్లర్లు చేస్తున్నావంటాగు, ఏమిటయ్యా"? అని అడిగారు. నామనస్సెట్లా వుంటుందో విచారించండి! నేను మీతో చెప్పిందంతా చెప్పా. తెగనవ్వి లాక్కురాండి వాణ్ణన్నారు అప్పుడేదో అల్లరి కిస్తున్నాడు కాబోల, నా వేషంతో లాక్కొచ్చారు. వాణ్ణి చూడగానే రాయ లాశ్చర్యపడి "అచ్చంగా మీలాగే వున్నాడేయ్యా" అని, "ఏమయ్యా బ్రాహ్మడా, ప్రభువులు నాకు నూరు తప్పుల యినా మిచ్చారని చెప్పుకుంటున్నావట, యెప్పుడిచ్చామన్నారు. వాడు టక్కున్నా మొగంజాపి 'చిత్తమయ్యా! తమరు?' అన్నాడు. నేల్దిగాలపడి చూస్తూంటే "అట్లా చూస్తారేం? మీరు ప్రభువులు కారటండీ. —నియోగ ప్రభువులు. ప్రభువులంటేమీరే నని నా భావం కాని సార్వభౌములు కాదన్నాడు. సభకంతా పొట్టచెక్కలయ్యాయ్. రాయలు వ వ్వాగి తర్వాత 'బలే చమత్కారివయ్యా బ్రాహ్మడా మీ గురువు పెట్టిన నియమానికి తోడు ఎవరి ఆసికి గౌరవానికీ లోపంలాకుండా అల్లర్లు రోజూకు నూరల్లర్లు చేసుకో. ప్పట్నుంచీ వాటిని మేమే కాస్తాం. అయితే రామకృష్ణయ్యగారి వేషంతో గనపిస్తే మాటడక్కదని సెలవిచ్చారు. చిత్తమన్నాడే జుట్టు పగంకత్తిం మొకుంటూ ని కళ్ళాడు. నేను తలబట్టి చూచుకుంటూ యింటికొచ్చి నౌకర్ని మాన్పించి, సింహద్వారం తెరిపించి నిశ్చింతగా నుంచడం మొదలెట్టా.

భ: ఉన్నాడా చివరిదాకా మీ వద్ద?

రా: లే కెక్కడికి కళ్తాడు. చివరకు నన్ను సాగనంపాడు వెధవ.

భ: (జ్ఞాపకం చేసుకుంటూ) ఉండండుండండి, బాబా. రామకృష్ణయ్యగారూ, మీరెప్పుడైనా—

"చీపరబాపర తీగల
జేపలబు ట్లలినట్లు చెప్పిన నీ యీ
కాపురుషత్వపు కూతలు
బాపనికి వీనులవిందు ప్రమదంబిమనా?"

—అన్న పద్యం చెప్పారా?

రా: (ఆశ్చర్యపడి) ఏమిటే, ఏంపద్యం, ఇట్లాటి విపరీతద్యం నేజెప్తానా. నావాక్కట్లా వొస్తుందా. సంగతి?

భ: ఔరా, వాడే చెప్పుండాలి. ఒకరాత్రి మావాళ్లు కొందరొక సభ చేసి నేం జెప్పిన పద్యాల్ని చదవమన్నారు. ఆ సభలో కొక బ్రాహ్మణుడొస్తే, మీరే ననుకుని అంతా స్వాగతం జేసి కూర్చుండబెట్టి సభ ఉద్దేశం తెలిపారు. ఒకఘుడియ చదివి సభాపా. మా వాండ్లిప్పుడు స్వామీ యెట్లావున్నాయని అడిగారు. కవి అడిగితేనేగాని చెప్పనన్నాడు. అ దాచారమును కని అంతా ఊరుకుంటే నేనే అడిగా. అడిగితే నాకీబహుమాన మిచ్చాడు. అరి దుర్మార్గుడా! రామకృష్ణయ్యగారికి మనకులమంటే యెంత విరసన అనుకునేవాణ్ణి చాలాకాలం.

రా: కుంగాలంగ తెంగుకూ! అకొస్తే యేమనేవాణ్ణో యిప్పుడెందుకూ? నేనమటు కా పద్యం చెప్పలా!

భ: సీబుద్ధి పోనిచ్చావు కావు! దయ్యా! నాణ్ణంటించి దేవుడు తిగ్గ శాస్తి చేసాడు నీకు!

రా: చల్లార్చుకోవయ్యా! కడుపుమంట చల్లాగా! విధికథ జెప్పి ప్రాణం విసిగించవాడు. (అని ఉత్తరీయం పరుచుకు పడుకుంటాడు)

నే: చిత్తం (ఆని యేదో అడగబోతుంటే)

రా: (లేచి కూర్చుని) వరం బుచ్చుకున్న మూడోనాడు మధ్యాహ్నం సంవాహం వేళ స్వామీ, యీ సోజిప్పటికి నలభై మాడు తెప్ప జేసా. నలభై మూడోది తెమ్మ గ్రాస్తున్న గ్రంథానికి చేసానన్నాడు. చింపాడోయే మోనని యేమిటదంటే నే నవతాకలో అప్పటికి చివర వ్రాసిన పద్యం తర్వాతి—

ఉ. లింగనిషిద్ధ కల్పల చెలింగని మేచ ......

..................................

..................................

......రామలింగ కవి లింగనికిర్తి హసించు

దక్కులక్.

అని వ్రాశానని దాన్ని తీస్తే తన్ను చంపుకున్నట్టని ఆ తప్పు క్షమించాలని కోరాడు. ఏం జెయ్యను—సరేన్నా. ఇప్పటికీ వుందా భ్రష్టకారి పద్యం నా గ్రంథంలో!


నే: నాంచి మేకంటివాడే దొరికాడు శిష్యుడుగా: తర్వాత, కవిత్వానికి స్త్రీ లో...

రా: (ఆశ్చర్యమొచ్చి) ఊ అడగూ! కవిత్వానికీ స్త్రీ లోలత్వానికీ సంబంధ ముందంటారే ఆ విషయంలో మీ సంగ తేమి టని కాదూ నీ వడిగేది? సమాధాన మిది. నా మగ్గురుకీ ఆగో లేదు. ఇంతకూ మా ఘూర్జటిగా రేమైనా మిగల్చిస్తేగా రెవరికైనా వుండడానికి. మా విధవలేకపోతు. ఉంటే నా ణ్ణంటేస్తను నీ సందేహం తీర్చడానికి. (గభాల్న లేచి) మరిచి పోయినా మీ సంభాషణలో: నాడుడు మన తెన్నెలదగ్గిరో పిల్చారట. వెళ్లాం రండి. నాయనా, వెళ్లొస్తాం.

నే: ఒక్క మనవి: ఉపాసించి, ఉపాసించి శ్రమగా ఉంది. తమరు మాదయ్యగారి...(ఆపు కని) చిత్తం కద్దుకొండి. నేనె ఆహ్వానించుకుంటా. దయుంచండి!

ముగ్గురు: మళ్ళీ రొప్పుడు పిలిస్తే నవ్వు డొస్తాం దానికేం నాయనా! నీమాత్రం మనస్సు విచ్చేవ్వరూ మాట్లాడరు.

[సమాప్తము]



సింహళ ప్రధాని సేనానాయకిగారికి మద్రాసు పౌరుల స్వాగతము.

# మార్షల్ రాజకీయ వ్యూహము

(7 వ పేజీ తరువాయి)

నాయకత్వా: ఆర్నెల్ల ఆసియా పమాత్య గారిర్పడా లని తాను వాంఛిస్తున్నట్లు ఒక బ్రిటిష్ ఉద్యోగి మధ్య నాతో అన్నాడు. కానీ తన భావంతో ఏకీభవించేవారూ బహు కొద్దిమందే నని కూడా ఆయన మాట కలిపాడు. అయితే అమెరికన్ ముఖ్యోద్యోగులలో చాలమంది ఆయన భావాన్ని హర్షించనున్నారని ఆయనకు నేను తెలిపాను.

ప్రపంచం, మాండలికసమాఖ్యలుగా కూడి రావలసిన సమయం వచ్చినట్లే కనబడుతూంది. తర్వాత కావలిస్తే ఈ మండలాల, అంతర్భంధన్యాయ బిగించుకోవచ్చును. ఈ పురోభివృద్ధికే తాను చేయూత నొసగనున్నానని తన చేతల వల్ల మార్షల్ తెలుపుతున్నాడు.

1946 అక్టోబరులో, బెర్లిన్‌లో ఉన్న ఉన్నత అమెరికన్ అధికారులంతా జర్మనీ ఐక్యతను సాధించడంలో రష్యాతో వేలిక గా ఒప్పందబడేకరు రాగల మనే గట్టిగా నమ్మారు. 1947 జనవరిలో, అమెరికన్ రాజ్యాంగ కార్యదర్శిగా అయినప్పుడు మార్షల్ కూడా సోవియట్ ప్రభుత్వంతో, తన ముందువారంతా సామరస్యం కుదుర్చుకో లేకపోయినా తాను కుదుర్చుకోగల ననే ఆశించాడు. జూన్‌లో హార్వర్డులో ఇచ్చిన మహోపన్యాసంలో రష్యా ప్రాచ్య యూరప్‌తో తదుపరి గ్రహాలు అందరితో కలసే, యూరప్ పునరుద్ధరణకు తా మెల్లా పూనుకోవాలనేదీ నిర్దేశించాడు.

కాని పారిస్ సమావేశంలో, మాలటోవ్ ఎగురు తిరగడంతో, జెకోస్లోవేకియా పోలండులను, పారిస్ ఆర్థికసమావేశంనుంచి విరమించుకో కలపకని హాలిక్ హెచ్చరించటంతో, అంతకన్నా ముఖ్యంగా, మొన్నటి సమిష్టిరాజ్య సమితిలో, విషిన్స్కి చేసిన దీర్ఘోపన్యాసాలతో - మార్షల్, (సంపూర్ణంగా రష్యావిషయంలో, హఠాత్తుగా అనూడనలేముగాని) అమెరికా, ఇంగ్లండు, ఫ్రాంసు, సమిష్ట రాజ్యాలలో, సాధించటానికి ఇష్టం ఉన్న దేశాలకే తన ప్రణాళిక వర్తింప జేయటానికి సిద్ధపడినాడు.

ఫ్రాంసు, ఇటలీలలో, రాజకీయ సమ్మెలు, (మాస్కోతో సామరస్యం కుదరటం కనుచూపు మేరలో లేదన్న) అమెరికన్ అధికారవర్గాల అభిప్రాయాన్ని బలపరిచాయి. రష్యాకూ తక్కిన నాలకీ విభేదం తప్పదన్న విషయం, విషాద భరితమైనా, నగ్నసత్యంగా తయారయింది.

అంటే, క్రెమ్లిన్‌తో అమెరికా ప్రభుత్వం సంప్రదింపులు, రాయబారాలు జరుపుతూ ఉండ దని నా భావం కాదు. కాని, మార్షల్ ఇతర ప్రపంచ సమస్యలమీద, ముఖ్యంగా చైనామీద, తన దృష్టి కేంద్రీకరించవచ్చును.

అమెరికన్ రాజనీతికి యూరప్‌తోటే ఊపిరి సలపటంలేదు. ఆసియా విషయం తలపోసేందుకు వ్యవధి కనబడటం లేదు. అమెరికన్ రాజ్యాంగవేత్తలతో, నా నవజాతిలోనే సంపాలు పై చిలుకు ఆసియాఖండంలోనే ఉందికదా అని చూపండి. "నిజమే! కాని మేము యూరప్‌ను రక్షించాలి" అంటారు. ఆసియా తనకుతనే ఏదో ఆరంభించాలని వాళ్ళ ఆశయము.

ఇల్లా ఆరంభింప గలిగేందుకు, చైనా కథ కాలం లేదు. చైనా చాల మాటపరిస్థితిలో అంతర్విభాగాలతో, జీర్ణావస్థలో పేదపడి ఉంది. సమిష్టి రాజ్య సమితి చైనా విషయంలో ఏం చెయ్యాలో తెలియటం లేదు. 1946 లో మార్షల్ చైనాలో ఉండి స్వయంగా పరిస్థితులు గమనించాడు. కమ్యూనిస్టులను అభ్యుదయ నిరోధకులను తోసేసి, సర్వపక్ష సమ్మేళన మొనర్చటమే ఇందుకు విధాన మని అనుకున్నాడు కాని ఆయన కోరినటువంటి కలిమిడి వరాలు చైనా రాజకీయరంగంలోనే లేకపోయాయి.

చైనా విషయంలో ఏదో చెయ్యావలసిం దని రిపబ్లికన్ పక్షాలు మార్షల్ నెగదోస్తున్నాయి. ఆ...నా గవర్నర్ డ్యూయీ (రిపబ్లికన్ నాయకుడు) కృషికి ప్రతిఫలంగా, చైనా విషయంలో 60 మిలియను లు డాలర్ల ఖర్చును కూడా, ఆస్ట్రియా, ఫ్రాంసు, ఇటలీ ఋణాలతోపాటు కలపటం కన్నా ఎక్కువ జరిగిం దేమీ లేదు.

సోవియట్ యూనియన్‌లో కొంత ఆర్థిక సాయం, రూపమాత్రంగానైనా చిక్కితాక చైనా ఆగవలసివుంటుంది. ఇకనుంచీ అమెరికన్ ప్రభుత్వము, సంధి పత్రాలకూ, నామమాత్ర విదేశ సంబంధ బాంధవ్యాలకూ విలువ ఎక్కువ ఇయ్యకుండా, మిత్రదేశాలలో ఆర్థిక రాజకీయ రంగాలలో, ప్రత్యక్ష ఫలితాలను తెప్పించేందుకే ఎక్కువ కృషి చేస్తుంది.

# అంబరాంబుజాలు

(11-వ పేజీ తరువాయి)

అత్యుత్కృష్టమైన నీతిని అవి ప్రబోధిస్తున్నాయి—ఏమో, కాలక్షేపానికి తప్ప పత్రికల్లో కథలంటే శ్రద్ధా, గౌరవమూ చూపే బుద్ధిమంతులు లేకకాని, బాగుపడాలంటే వాటిల్లో అంతటి గొప్ప నీతి, సందేశము గర్భితమై ఉన్నాయి.

వాటిలోని వివరాలు ఏమయితేనేమి, అతని ఆశలూ ఆశయాలూ అంబరాంబుజాలే నని. అతడు అతిదీనుడుగా, నికృష్టుడుగా, అందరి పంక్తులకు అర్రులు చాచి నిట్టూర్పుస్తున్నట్లుగా చిత్రించబడ్డాడంటే చాలును.

ఈ రకపు రచనల నన్నిటినీ పూర్వపక్షం చేస్తూ రామనారాయణ తన అస్త్రాన్ని, కొంచెం అలస్యంగా నయితేనేమి, ప్రయోగించక పోలేదు.

ఇది పదేళ్ళ క్రిందటి మాట—

* * * *

నేటి తెలుగు రచయితల్లో రామనారాయణకు ఒకస్థానం లేకపోలేదు.

కాని ప్రపంచ ధోరణి మాత్రం కేవలం అతడు ఊహించిన రీతి మారినట్లు లేదు. మొదట్లో తన బంధువులూ, స్నేహితులూ తన ప్రత్యేకతనూ, గొప్పతనాన్నీ ఒప్పుకోనట్లే, నేడు తెలుగుదేశం అతిలంఘించి తనకు ప్రథమ తాంబూలాన్ని ఇవ్వడానికి ఎన్నో వంకలు చెప్తూ తన లుబ్ధత్వాన్ని ప్రదర్శిస్తున్నది, ఇదే మరో దేశం అయితే తా నింతకంటె ఎన్నో రెట్లు గొప్పవాడయి ఉండునని అనుకోకుండా ఉండలేదు. అంతేకాదు; పైభాగాలనుంచి, దేశాలనుంచి గాని తనకు కీర్తి వస్తే అప్పుడు ప్రపంచం అంటే తెలుగుదేశం తనకు బ్రహ్మరథం పట్టుతుందని అతని విశ్వాసము. మనుపూ ఇలాగే అనుకొనేవాడు. తన బంధువుల గురించీ స్నేహితుల గురించీ—ఇప్పుడు తెలుగు వాళ్ళందరి గురించి ఊహిస్తున్నాడు. సంఖ్యలో విస్తృతిలో భేదమేతప్ప ధోరణి ఎప్పటిదే.

అతనికి కావలసే వాళ్లూ నావకాశం లేకపోలేదు. అతనికి పేరువచ్చినపాటి డబ్బు రాలేదు. ఆ పేరైనా అతని ఆశల, ఆశల యూని మానంలో కొలిచినప్పుడు, ఏ కీర్తీ కాదు. అతని ఆశలు అంబరాంబుజాలే! ఏమీ లేకుండా కబుర్లు చెప్పగానే సరా!

... ... ... ...

కబుర్లు చెప్పకపోగా ఒక దోషమే నా! రచయితలయి కొంతవాళ్ళను సైతం మహారచయితల గురించీ, మహాత్ముల గురించి హెచ్చుగానో తక్కువగానో కబుర్లు చెప్పటంలేదూ? అల్లాగే అతిదూరం. మామూలు మనిషిగా కాక, ఎల్లప్పుడూ అతణ్ణి రచయిత అనే ఒక యంత్రంగా ఎందుకు చూడాలీ, అయితే ప్యాసా ఆ నొక రచయిత ననే బుఖా తెసుకుని అదే తానన్నట్లుగా లోకంలో అతడు ప్రవర్తించటమే ఆ రకం చూపుకు కారణమయి ఉంటుంది.

అలా కాకుండా రామనారాయణ సామాన్య మానవుడుగా ప్రపంచంతో హృదయపూర్వకంగా కలిసి మెలిసి ఉన్నట్టయితే, అతని రచనలు ఇప్పటికంటె ఎన్నో రెట్లు సహజంగా, సజీవంగా, సునిశితంగా, సుందరంగా ఉండి ఉండునేమో!

తెలుగు సాహిత్యమనె బంగారానికి ఇంకొక వన్నె వచ్చియుండును!

ఎన్ని వచ్చినా, ఏమయినా అంబరాంబుజాలు అంబరాంబుజాలే! అవి మనం ఎంత ఎత్తుకు వెళ్ళినా ఊహకుసైతం అందీ అందనట్లుగానే ఉంటాయి.